# ఓటరు నమోదుకు ప్రత్యేక డ్రైవ్

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఓటరు నమోదు చేసుకొని వారు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్రైవ్‌లో ఓటర్‌గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్2,3 తేదిల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రైవ్‌లో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారుల నియమించి ఓటర్ నమోదు, తొలగింపు సవరణల ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 నుండి సాయంత్రం 5గంటల వరకు సంబంధిత ఫారాలతో బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఆదివారం చివరి రోజు అయినందుకు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ముగిసిన రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**కొడంగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని బ్రహ్మణవాడీలో వెలసిన రాఘవేంధ్ర స్వామి ఆరాధనోత్సవాలు శనివారంతో ముగిశాయి. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగిన ఆరాధనోత్సవాల ముగింపులో మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి ఆలయ అర్చకులు అక్కి శ్రీనివాసామూర్తి, లోకూర్తి జయతీర్థాచారీలో విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శ్రీచెన్నకేశవ స్వామివారికి భక్తులు లోకూర్తి మాధవచారీ జా పకార్థం ఆయన కుమారుడు లోకూర్తి శ్రీనివాసాచారీ వెండి శంకుచక్రాలను బహుకరించారు. కార్యక్రమంలో కమలనాభాచారీ, రామారావు, హన్మంత్‌రావు, అశోక్‌కుమార్ కుల్కర్ణి తదితరులు పాల్గొన్నారు.

# పలు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో...

**-అంబర్‌పేట్, ఎల్‌బినగర్ ప్రజలకు ఇళ్లు అప్పగింత -స్థానికులకు కేటాయించాలని ఎంపిపి నిరసన..అరెస్ట్**



లబ్దిదారులకు డబుల్‌బెడ్రూమ్ ఇళ్ల పత్రాలను అందజేస్తున్న అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ పద్మారావుగౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని శాసన సభ ఉపసభాపతి తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలో శనివారం ఆయన డబుల్‌బెడ్రూం డిగ్నిటీ హౌసింగ్ కాలనీ ఇళ్ల సముదాయానికి ప్రారంభోత్సవం చేశారు. జిహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సర్వేనంబర్ 378లోని ప్రభుత్వభూమిలో రూ.171.12 కోట్ల రుపాయలతో ఇళ్లులేని నిరుపేదల కోసం 2,208 డబుల్‌బెడ్రూం ఇళ్లను నిర్మించారు. తొలివిడతగా అంబర్‌పేట్ నియోజకవర్గానికి 500, ఎల్‌బినగర్ నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం వెయ్యిమందికి ఇళ్లను కేటాయించారు. అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డిలతో కలిసి డిప్యూటీ స్పీకర్ పద్మారావు చేతుల మీదుగా లబ్దిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. జిహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లను మొదటి విడత 9 ప్రాంతాల్లో 11,700 మందికి ఇళ్లను అప్పగిస్తున్నామని పద్మారావుగౌడ్ తెలిపారు. దశల వారిగా ఇళ్లను పేదలకు కేటాయించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఇళ్ల నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం పలు చోట్ల డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి వారికి ఆవాసం కల్పిసుందన్నారు. దేశంలో ఎక్కడా కూడా డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేయలేదని కేసీఆర్ సర్కార్ పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ఇళ్లు ఇస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభు త్వ హాయాంలో నిర్మించిన గృహకల్ప ఇళ్లు పిట్టగూళ్లను తలపించేలా ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు 2బిహెచ్‌కె నిర్మించడంతో లబ్దిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతాపసింగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన స్థానికుల కు కేటాయించాలని డీప్యూటీ స్పీకర్ పద్మారావుకు వినతిపత్రం ఇచ్చేందుకు ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఇక్కడికి రాగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ప్రధాన మంత్రి అవాజ్‌యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్‌బెడ్రూం ఇళ్లను నిర్మించారని పేదలకు ఇవ్వాలని అడిగితే అక్రమ అరెస్ట్ చేయడం దారుణమన్నారు. మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్, ఎస్‌ఐలు ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం విడుదల చేశారు. ఈకార్య క్రమంలో ఘ ట్‌కేసర్ ఎంపిడిఓ వై.అరుణ , తహశీల్దార్ కృష్ణ, ప్రతాప సింగారం సర్పంచ్ వంగూరి శివశంకర్, ఎంపిటిసి సభ్యులు మలిపెద్ది వెంకట్‌రాంరెడ్డి, జిహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, సర్కిల్ అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం




**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
సెప్టెంబర్ 2,3 తేదిలలో స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గంలోని శివారెడ్డిపేట జడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని బిఎల్‌ఓలకు సూచించారు. బిఎల్‌ఓల వద్ద ఉన్న ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు ఉన్నది లేనిది ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకుని సవరణలు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి చనిపోయిన ఓటరు వివరాలు డూప్లికేట్ ఓటర్ల వివరాలు సేకరించి విచారణ చేసి జాబితా నుండి తొలగించాలని తెలిపారు. ఓటరు పేరును జాబితా నుండి తొలగించే ముందు ఆధార్ కార్డుపై సెల్ఫ్ అటాస్టేషన్ తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు దొరలకుండా బిఎల్‌ఓలు పూర్తి బాధ్యత వహిస్తూ, తప్పులు లేని స్పష్టమైన ఓటర్ జాబితాను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటర్ నమోదు, తొలగింపు మార్పులు చేర్పులపై వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి బిఎల్‌ఓలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు బిఎల్‌ఓ కిట్‌ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ ,డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ఎలక్షన్ డిటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హిందూవాహిని పరకాల యాత్ర

**-జాతీయజెండాలతో కార్యకర్తల బైక్‌ర్యాలీ**
**-ఘట్‌కేసర్‌లో బిజెపి ఘనస్వాగతం**



ఘట్‌కేసర్‌కు చేరుకున్న హిందూవాహిని పరకాల బైక్ యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
నిజాం విముక్త స్వాతంత్ర అమృత మహోత్సవాలలో భాగంగా హిందూవాహిని ఆధ్వర్యంలో చేపట్టిన పరకాల యాత్ర శనివారం ఘట్‌కేసర్ మీదుగా వెళ్లింది. 75 పరకాల హత్యాకాండలో అమరవీరులకు నివాళులు అర్పించేందుకు హిందూవాహిని కార్యకర్తలు భాగ్యనగర్ నుంచి పరకాలకు యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా యాత్రకు ఘట్‌కేసర్‌లో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బైపాస్ చౌరస్తాలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో యాత్రకు సా ్వగతం పలికి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు బైక్‌ర్యాలో పాల్గొన్నారు. 75 బైక్‌లపై కార్యకర్తలు జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా ర్యాలీ జరిపారు. వాసవీటర్స్ వద్ద మున్సిపల్ బిజెపి అధ్యక్షులు వి.హనుమాన్ వేదికను ఏర్పాటు చేసి హిందూవాహిని కార్యకర్తలకు గులాబి పుష్పాలు చల్లి స్వాగతం పలికారు. ఈసందర్భంగా హిందూవాహిని ప్రాంత సంయోజక్ రాజన్న, ఎంపిపి సుదర్శన్‌రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. 1946 సెప్టెంబర్ 2న జాతీయ జెండాలను ఎగురవేసిన ప్రజలను నిజాం రజాకార్లు దాడి చేసి నరికివేశారని తెలిపారు. బైరాన్‌పల్లిలో మహిళలను వివస్త్రను చేసి బతుకమ్మ ఆడించి భర్తల ముందే అత్యాచారాలు, దురాగతాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాలలో రాజాకార్లు సమరయోధులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని అడ్డం వచ్చిన వారి తలలు నరికివేశారని ఈదుర్ఘటలో ఎంతోమంది అమరులయ్యారని 75 సంవత్సరాలు గడుస్తున్నందున వారికి నివాళులు అర్పించేందుకు హిందూవాహిని పరకాల యాత్ర చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు కెఎల్‌జీ.ప్రసాద్, సత్యనారాయణరెడ్డి, బసవరాజు, వీరారెడ్డి, విక్రాంత్‌రెడ్డి, శివనాయక్, నరేశ్, అనిల్ గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తాండూరుకు నిధుల వరద!

**- రూ. 43.45కోట్లతో ఐదు చెక్ డ్యాంలు మంజూరు**
**- జీఓ 297ను జారీ చేసిన ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రతిపాదనలకు ఆమోదం**

**తాండూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరుకు మరోసారి నిధుల వరద కురిసింది. రూ. 43.45కోట్ల నిధులతో నూతనంగా ఐదు చెక్ డ్యాంలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు జీఓ 297ను ప్రభుత్వం జారీ చేసింది. స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ప్రతిపాదనలకు ప్రభుత్వ ఆమోదం లభించింది. శనివారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. తాండూరు మీదుగా ప్రవహించే కాగ్నా నదిలో కొత్తగా మంజూరైన ఐదు చెక్ డ్యాలంలను త్వరలో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దెముల్ మండలం మనసాన్‌పల్లి, తాండూరు మండలం ఖాంజాపూర్, చంద్రవంచ, యాలాల మండలం దేవనూర్(నాగసముందర్), రసూల్‌పూర్ టెంపుల్(బెన్నూర్)ల వద్ద నూతన చెక్ డ్యాంలను నిర్మించేందకు ప్రభుత్వం ఆమోదం లభించినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చోరవతో మొదటి విడతలో తాండూరుకు ఆరు చెక్ డ్యాంలు మంజూరైన విషయం తెలిసిందే. తాండూరు మండలం ఎల్మెకన్నె, చిట్టిఘనాపూర్, బషీరాబాద్ మండలం క్యాద్గిర, యాలాల మండలం గోవిందరావుపేట్, సంగెంఖుర్దు, పెద్దెముల్ మండలం మన్‌సాన్‌పల్లి వద్ద చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆరు చెక్ డ్యాంల నిర్మాణానికి రూ. 36.88కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ చెక్ డ్యాంల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.. తాజాగా నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. రెండో విడతలో ఐదు చెక్ డ్యాంలకు రూ. 43.45కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. చెక్ డ్యాంల ఏర్పాటుతో కాగ్నాకు జలకళ సంతరించుకోనుందని అన్నారు. చెక్ డ్యాంల నిర్మాణం పూర్తయితే కాగ్నా పరివాహక ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. మరో వైపు ప్రతిపాధించిన ఐదు నూతన చెక్ డ్యాంలను మంజూరు చేసిన ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నల్సార్‌లో ఘనంగా స్నాతకోత్సవ కార్యక్రమం



శామీర్‌పేటలోని నల్సార్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తదితరులు

**-పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ నర్సింహ్మాన్**
**-రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే**

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ 20వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగ జరిగింది. శనివారం ఉదయం శామీర్‌పేటలోని నల్సార్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్‌కు, గౌరవ అథితిగా విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహ్మాన్‌కు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ చాన్స్‌లర్ జస్టిస్ అలోక్ అరాదేకు నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు, రిజిస్ట్రార్ విద్యులతరెడ్డి, ప్రొఫెసర్లు, విద్యార్థులు ఘనంగ స్వాగతం పలికారు. నల్సార్‌లో న్యాయ లీగల్ ఎయిడ్ కేంద్రాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కిషన్ కౌల్ ప్రారంభించారు. ఆ తరువాత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే అధ్యక్షతన స్నాతకోత్సవ కార్యక్రమం జరిగింది. దీనిలో న్యాయవిద్యలో డిగ్రీ, పిజి, డిప్లొమాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు వారు అందజేశారు. న్యాయవిద్యలో ఉత్తమ ప్రతిభ చాటిన వారు బంగారు పతకాలను వారి చేతుల మీదుగ అందుకున్నారు. న్యాయవిద్యను అభ్యసించి పట్టాలు అందుకున్న విద్యార్థులను విచ్చేసిన అథితులు అభినందించారు. స్నాతకోత్సవం తరువాత పట్టాలు అందుకున్న విద్యార్థులు సంతోషంతో కేరింతలు చేస్తూ ఉత్సాహాన్ని వెలిబుచ్చారు. స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహంగ, కన్నుల పండుగగా నల్సార్ ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు జరుపుకున్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, విశ్రాంత న్యాయమూర్తులు, నల్సార్ కార్యనిర్వాహక మండలి సభ్యులు, ఇతర విశ్వవిద్యాలయాల సంస్థల సభ్యులు, ప్రభుత్వ అధికార ప్రముఖులు, న్యాయవాదులు, విద్యారంగ నిపుణులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తాం




డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర, సెప్టెంబరు2, ప్రభాతవార్తః**
అర్హులైన నిరుపేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడ రాజీవ్‌గృహకల్ప దగ్గర నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను నగరంలోని ముషీరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు సంబందించి నియోజకవర్గానికి 500 మంది అర్హులైన లబ్దిదారులకు 4,428 ఇండ్లకు గాను 1,500 ఇండ్లను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగాపాల్ ఆధ్వర్యంలో 1,500 వందల మందికి అలాట్‌మెంట్ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారం చేయాలనే మంచి ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇండ్లను అన్ని వసతులతో కట్టించి పంపిణీ చేయడం జరుగుతుందని ఇలాంటివి దేశంలో ఎక్కడా కూడా చేపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ కల నిజమైందని ఈ రోజు చాలా గొప్ప రోజన్నారు. అలాగే అర్హులైన పేదవారికి ఎలాంటి పైరవీలు చేయవద్దని తెలిపారు. ఎవరి పట్ల పారదర్శకత చూపించకుండా డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించడం జరిగిందని దీనివల్ల ఎలాంటి పరిస్దితుల్లో కూడా అనర్హులకు ఇండ్లు కేటాయింపులు జరుగకుండా అర్హులకు మాత్రమే వచ్చేలా రూపొందిచారని ఇది ఎంతో గొప్ప విషయమని వివరించారు. దీనివల్ల పైరవీలు, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారికి ఇండ్లను కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మూడు నియోజకవర్గాల్లో మొదటి విడతలో 1,500 వందల లబ్దిదారులకు రెండు, మూడు, నాలుగవ దశల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికి దశల వారిగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇండ్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులకు తప్పకుండా ఇండ్లు వస్తాయని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబందించి దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను కేటాయిస్తామని దేశంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా లేదన్నారు. పేదలపై ఒక్క పైసా భారం పడకుండా ఖర్చు లేకుండా అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయడం సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో మహిళలకు ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి పేరు మీదనే అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మహిళల పేరుపైనే సొంత స్దలం ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం కింద 3 లక్షల రూపాయలు అందించి ఇళ్లు నిర్మించుకునేలా చేసిందని తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి సొంత ఇంటిని నిర్మింపచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్ద చైర్మన్ దయాకర్‌రెడ్డి, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆర్‌డిఓ రాజేష్‌కుమార్, ఎంఆర్‌ఓ అశోక్ కుమార్, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెళ్లి వెంకటరమణ, పాండాల అనురాధ యదిగిరిగౌడ్, వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం, వడియాల రజిని, షేక్ షాదుల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరి గౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి, మహ్మద్ ఖాజామియా, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని మింగింది

**-డ్రైనేజీ గుంతలో పడి మహిళ మృతి**
**-గ్రామపంచాయతీ నిర్లక్ష్యమే అంటున్న గ్రామస్థులు**



మహిళా పడి మృతి చెందిన డ్రైనేజి గుంతను చూయిస్తున్న హైతాబాద్ గ్రామస్థులు

**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని మింగింది. ఇంటి ముందు డ్రైనేజ్ నీటి కోసం తవ్విన గుంత పూడ్చకపోవడంతో గుంతలో పడి మహిళా మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైతాబాద్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... హైతాబాద్ తండాకు చెందని పల్యా రమణమ్మ(62) హైతాబాద్ గ్రామంలో కూరగాయలు కొనుక్కొని పక్కనే ఉన్న తమ తాండకు నడుచుకుంటూ వెళ్తుంది. హైతాబాద్‌లోని రాకేష్‌రెడ్డి ఇంటి ముందు డ్రైనేజ్‌నీటి కోసం గత కొన్ని నెలల క్రితం పెద్ద గొయ్యి చేశాడు. ఆ గుంతను దాటేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపుతప్పి గుంతలో పడిపోయింది. అక్కడే ఆడుకుంటున్న చిన్నపిల్లలు మహిళ గుంతలో పడిన విషయాన్ని చూసి గ్రామంలోకి వెళ్లి పెద్దలకు చెప్పారు. గ్రామస్థులు వచ్చి మహిళాను బయటకు తీసిన ప్రయోజనం లేకపోయింది. అప్పటికే రమణమ్మ మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రమణమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

**గ్రామపంచాయతీ, అధికారుల నిర్లక్ష్యమే మహిళా మృతికి కారణం**
**-కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, గ్రామస్థులు**

పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న హైతాబాద్ గ్రామంలో డ్రైనేజీ గుంతలో పడి మహిళా మృతి చెందడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యమే ఈసంఘటనకు కారణమని మండిపడ్డారు. ప్రజలు నివాసముంటున్న కాలనీ మధ్యలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం, డ్రైనేజి గుంతను ఏర్పాటు చేసి నెలల తరబడి పట్టించుకోకపోవడం ఈ ప్రమాదానికి కారణమన్నారు. గతంలోనే గుంతను పూడ్చివేయాలని అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, ఎవరు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సరైన జాగ్రత్త తీసుకోవాలన్నారు.

**కాలనీవాసులు సహకరించడం లేదు : సర్పంచ్ కావలి మల్లేష్**

డ్రైనేజీ నీరు సాఫీగా పారేందుకు గతంలోనే అండర్ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేశాము. కానీ కొందరూ గ్రామస్థులు డ్రైనేజీ నీరు పారకుండా అడ్డుకోవడంతో ఈ సమస్య వచ్చిందన్నారు. డ్రైనేజి నీరు సక్రమంగా పారకపోవడంతో ఇంటి యాజమాని తన ఇంటి ముందు గుంత ఏర్పాటు చేశాడన్నారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ డిమాండ్**

**చేవెళ్ళ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 104 ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టీ.శ్రీనివాస్, ఉద్యోగులు శివకుమార్, మాధవి, రేణుక, మల్లేష్, విష్ణు, సైదులు, నాగరాజు, రాంమోహన్‌రెడ్డి, రమేష్, సాయిబాబా, బాలరాజు, మహేందర్, అంజనేయులు, శేఖర్, అఖిల్‌ల ఆద్వర్యంలో దర్నా చేశారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా అద్యక్షుడు చంద్రమోహన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా 104 ఉద్యోగులు ఎలాంటి ఉద్యోగ, భద్రత లేకుండా, చాలిచాలి వేతనాలతో సేవలు అందిస్తున్నారని, కాని ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. జీఓ నంబర్ 1636 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో డ్రైవర్‌లు, డేటా ఎంట్రీ అపరేటర్స్, ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టులు, సెక్కురిటీ గార్డులుగా పనిచేస్తున్నారన్నారు. గత సంంత్సరం నుండి వాహనాలను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేశారని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని ప్రభుత్వం హామిఇచ్చిన పట్టించుకోవడంలలేదన్నారు. 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉదొ్యగులకు సమాన సనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగులకు వేతనాలు చెల్లించుటలో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వమే ట్రేజరీ ద్వారా వేతనాలను అందించాలన్నారు. 104 ఉద్యోగులకు వారు ఇచ్చిన అప్షన్ ప్రకారం స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని, హెల్త్ కార్డు, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. 104 ఉద్యోగులకు 35 క్యాజువల్ సెలవులను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలు చేయాలన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న 104 ఉద్యోగుల

# ఓటు హక్కుపై విఓఎలకు అవగాహన

**-శామీర్‌పేట మండల మహిళా సమాఖ్యలో కార్యక్రమం**

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**
ఓటు హక్కుపై విఓఎలకు అవగాహన కల్పించటానికి స్వీప్ కార్యక్రమాన్ని సంబంధిత జిల్లా అధికారులు నిర్వహించారు. శనివారం శామీర్‌పేట మండల మహిళా సమాఖ్య భవనంలో వివిధ గ్రామాల విఓఎలకు (మహిళలకు) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగ డిపిఎం శీలం ప్రభాకర్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులను ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఓటు హక్కును పొందటానికి ఓటరుగా నమోదు చేసి అవకాశం కల్పించాలన్నారు. ఓటును మొబైల్ యాప్ ద్వారా, ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని విఓఎలకు సూచించారు. ఓటు హక్కు పొందిన వారందరు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఎంఎస్‌లు, సిసిలు, విఓఎలు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండల మహిళా సమాఖ్యలో ఓటు హక్కుపై విఓఎలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## బంగారు మైసమ్మ బోనాలను విజయవంతం చేద్దాం

**-జడ్పీటిసి రాందాస్ నాయక్**

**చౌడపూర్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో ప్రతి ఏటా శ్రావణమాసంలో నిర్వహించే బంగారు మైసమ్మ బోనాల పండుగను సోమవారం ఈనెల 4వ తేదిన నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటిసి రాందాస్ నాయక్ తెలిపారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి బోనాలు,ఊరేగింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని విశిష్ట ప్రాధాన్యత పొందిన బంగారు మైసమ్మ బోనాల పండుగలో ప్రజలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని జడ్పీటిసి రాందాస్ నాయక్ కోరారు.

## బాధిత కుటుంబానికి టిడిపి ఆర్థిక సాయం



**చౌడపూర్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజమణి అనే మహిళా అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కార్యదర్శి పరిగి ఇంచార్జ్ కాసాని విరేష్ అందుబాటులో లేకపోవడంతో మండల అధ్యక్షుడు మాసయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాసాని యూవసేన సభ్యులు రాఘవేందర్,శివకుమార్, గోపాల్,రాఘవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో....**మల్కాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజమణి మరణించడంతో బాదిత కుటుంబ సభ్యులకు డిసిసి అధ్యక్షుడు పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన అనుచరుల ద్వారా 5వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,పార్టీ సలహదారు గురుదేవరెడ్డి, స్థానిక ఎంపిటిసి మురళీధర్ రెడ్డి,నాయకులు,నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శిర్ప హన్మంతు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ రక్షణకు పాటుపడదాం

**-బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్**



**చౌడపూర్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** ఆజాద్‌కి అమృత్ మహోత్సవాల ముగింపు సందర్భంగా నా భూమి – నా దేశం కార్యక్రమంలో శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి తండాలో మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి ముఖ్యఅతిథిగా అమృత కలశం పూజ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులచే చిటికెడు మట్టిని అమృత కలశంలో సేకరించారు.అనంతరం మారుతి కిరణ్ మేరీ మట్టి మేరీ దేశ్ సందేశంపై ప్రతిజ్ఞ చేయించి దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులను గౌరవిస్తూ భారత దేశ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.గ్రామాల నుంచి సేకరించిన మట్టిని దేశ రాజదాని ఢిల్లీలోని పవిత్ర అమృత వాటిక నిర్మాణానికి పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపూర్ వెంకటయ్య,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు గాదే మైపాల్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మాసయ్య,యువ నాయకులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహిళ సంఘాలను ప్రోత్సహించాలి : ఏపీయం శివయ్య**

**కోట్‌పల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త;** గ్రామాలల్లో ఉన్న మహిళ సంఘాలను పోత్సహించాలని ఏపీయం శివయ్య అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో మహిళ సమైఖ్య అధ్వర్యంలో 7వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ.గత సంవత్సరంలో 100, శాతం బ్యాంకు లింకేజ్‌కు సంబందించిన రుణాలు 100, శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు, దీంతో పాటు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని ఇందులో మండల మహిళ అధ్యక్షురాలుగా మోత్కుపల్లి గ్రామానికి చెందిన సూరని నిర్మల, బార్వాద్ గ్రామానికి చెందిన కార్యదర్శిగా శశికళ,మల్‌చెట్‌పల్లి తాండకు గ్రామానికి చెందిన సూజాత కోశాధికారిగా ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, డీపీయం శ్రీనివాస్, డీఎంజి సురేందర్, సీసీలు బీమ్లానాయక్, గణేష్, సునీత, అంబుజ, విఓఏలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి**

**కోట్‌పల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త;** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి. నర్సింహరెడ్డి అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే మొదటగా తెలంగాణ అమరవీరుల ఒక్కో కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, రూ, 25 వేలు నెలవారి గౌరవ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి ఏడాదే నిరుద్యోగులకు 2, లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగలకు నిరుద్యోగ భృతి రూ. 4, వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ మాట్లాడుతూ. వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే యువ మహిళా సాధికారతలో భాగంగా 18, సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి ఒక యువతికి ఎలాక్ట్రిక్ స్కూటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యూత్ కమిషన్ ద్వారా రూ.10 లక్షల వడ్డి లేని రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ నియోజక వర్గ యూత్ నాయకులు సంతోష్ గౌడ్, కోట్‌పల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, సలోద్దిన్, ఖాజాపాష, శేఖర్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, యువ నాయకులు దుర్గంచెర్వు పాండు, శ్రీకాంత్, అశోక్, రాజు, సందీప్, తలారి బాబు, తదితరులు పాల్గొన్నారు.



మోత్కుపల్లి గ్రామంలోని డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించిన వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్

# గ్రామీణ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

**తలకొండపల్లి సెప్టెంబర్2,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి స్కూలు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్‌తో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడారు...ప్రభుత్వ పాఠవాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యానందించేందుకు సిఎం కెసిఆర్ కృషి చేసినట్లు ఆయన తెలిపారు.మండలానికి సిఎం చొరవతో నూతనంగా జూనియర్ కళాశాల మంజూరు అయిందని ఆయన అన్నారు.విద్యారులు ఆటలలో మంచి ప్రతిభ కనబర్చి జిల్లా,రాష్ట్రా స్థాయిలలో పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు.అంతకు ముందు జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ పర్మిషన్ ఇవ్వదని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు.మండలంలో అవసరమున్న ఉపాధ్యాయులకు తన ట్రస్ట్ నుంచి వేతనం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్ననని, ఎక్కడ ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని అనంతరం మండలంలో తలకొండపల్లి,చుక్కాపూర్,రాంపూర్,పడకల్,వెల్జాల్,చంద్రధన్,గట్టుఇప్పలపల్లి,ఖానాపూర్‌తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులో కబడ్డా,కోకో,వాలీబాల్,తదితర ఆటల పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రైతు కమిటీ మాజీ అధ్య క్షుడు దశరథ్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహ,తలకొండపల్లి సర్పంచ్ పెరుమాళ్ల లలిత జ్యోతయ్య నాయ కులు శ్రీశైలం,ఒరుగంటి వెంకట్ రెడ్డి,సర్పంచ్‌లు ఈశ్వర్ నాయక్,సక్రి కిషన్ నాయక్,వరలక్ష్మి,రాజేందర్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,రవి,దశరథ్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



తలకొండపల్లిలో ఆటలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# ముదిరాజ్‌లకే మా మద్దతు .!

**- జనాభ ప్రతిపాదికన ముదిరాజ్‌లకు టిక్కెట్లు కేటాయించాలి**

**- ముదిరాజ్ చైతన్య వేధిక యాత్రలో నేతలు**



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ నేతలు

**తాండూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్‌లకే మా సంపూర్ణ మద్దతు ఇస్తామని ముదిరాజ్ చైతన్య వేధికలో పలువురు నేతలు పేర్కొన్నారు. తెలంగాణలో రాజకీయ పార్టీలు ఎమ్మెల్యేల కేటాయింపులో జరుగుతున్న కుట్రలపై ముదిరాజ్‌లను చైతన్య పరిచేందకు చేపట్టిన చైతన్య వేధిక రథయాత్ర శనివారం తాండూరుకు చేరుకుంది. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలోని జగదాంబ టవర్స్‌లో ముదిరాజ్ చైతన్య వేధిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చైతన్య వేధిక కార్యవర్గ సభ్యులు శివ ముదిరాజ్, మహిళా నాయకురాలు కోట్ల పుష్పలత, రమేష్, బీఎస్పీ నాయకులు బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకే మా సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీలలో ముదిరాజ్‌లు కీలకంగా ఉన్నారని తెలిపారు. ముదిరాజ్‌లకు ఆయా పార్టీలు ఎమ్మెల్యే టిక్కెట్‌లు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం 17 శాతం ఉన్న ముదిరాజ్‌లకు 18ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల ఐక్యతను చాటేందకు నియోజకవర్గాల వారిగా చైతన్య యాత్రను చేపట్టడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్‌లందరు ఐక్యతతో ఆయా పార్టీల వారిగా అత్యధిక సీట్లు సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యతను చాటేందకు వచ్చే నెల 1న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్పీ రవికుమార్, లొంక నర్సింలు, అల్లాపూర్ శ్రీకాంత్, బంటు వేణుగోపాల్, బీరప్ప, మల్లప్ప, అంబ్రేష్చ జర్నప్ప, ఇందూర్ వెంకట్, నరేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపిద్దాం

**-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్**

**కోట్‌పల్లి, సెప్టెంబరు 2 ,ప్రభాతవార్త :** గ్రామాలల్లో ఉన్న ప్రజలందరు సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపిద్దామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు.శనివారం నాడు వికారాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్,పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24, గంటలు విద్యుత్తు ఇవ్వలేదన్నారు. అదే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే రైతులకు వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల కోసం రైతుబంధు ద్వారా ఎంతో మంది రైతులకు మేలు చేకుర్చడం జరిగిందన్నారు. రైతుబీమా పథకం,పేదల కోసం కళ్యాణా లక్ష్మి,షాధిముభారక్, బీసీ బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోరావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. మరికొన్ని రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ చేరికలు ఉంటాయన్నారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, సీఎచ్ లక్ష్మణ్, మోహిమాద్దిన్ చౌదరి, చంద్రశేఖర్ ఎం,నర్సిములు వారి అనుచరులు 60, మందిపైగా బీఆర్ఎస్ పార్టీ చేరడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, బీరోల్ సర్పంచు సూర్యకళ, మాణిక్యం, నాయకులు దశరథ్‌గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ సమక్షంలో కాంగ్రెస్,పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,

# సకల జనుల ఆరాధ్యుడు సిఎం కెసిఆర్

**-పదేళ్ల అభివృద్ధే అంజయ్య యాదవ్‌ను గెలిపిస్తుంది**

**-50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శున్యం**

**-రూ.5కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల హార్షం**



నందిగామలో విలేకర్ల సమావేశంలో నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3గంటల కరెంటుకు ఒప్పుకున్నటెనని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ ,జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,పలువురు బిఆర్ఎస్ శ్రేణులు తమ మనోగతాలను వెల్లడించారు.అభివృద్ధి సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్ ఆశీస్సులతో యంగ్ డైనమిక్ లీడర్,మంత్రి కెటిఆర్ సహకారంతో హెచ్‌ఎండిఎ నిధులు రూ.5 కోట్లు నందిగామ మండలానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శనివారం నందిగామ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గులాభి నేతల నుండి అపూర్వ స్పందన లభించింది.నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే రాబోయే ఎన్నికలో హ్యాట్రిక్ సాధించి మంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అహర్నిశలు అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గ ప్రజలే తమ కుటుంబ సభ్యులుగా భావించే అంజయ్య యాదవ్‌ను గెలిపిస్తేనే భవిష్యత్ తరాలకు పురోగతి అని బిఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎనుగోండ రమేష్ గౌడ్,స్వామి,చంద్రారెడ్డి,గోవింద్ అశోక్,జెట్ట కుమార్,జెట్టావత్ రాజు నాయక్,ఎంపిటిసి రామావత్ రాజు నాయక్,చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్,బిఆర్ఎస్ నాయకులు బండి రాజు,బుగ్గి నర్సింలు,మాజీ సర్పంచ్ పట్వారీ శ్రావణ్,దార సురేష్ ,కుమ్మరి వెంకటేష్,వెంకటేష్ యాదవ్,ఎండి నజీర్,మిస్కిన్,శ్రీశైలం,శివ్వగల రమేష్,తుప్పుడు నర్సింలు, శ్రీనివాస్‌లు గౌడ్,ఆయా గ్రామాల నుండి వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ,అభివృద్ధి పనులను చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



దమ్మాయిగూడ భవానీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,సెప్టెంబరు2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలు చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని భవానీనగర్ కాలనీకి చెందిన బిజెపి,కాంగ్రెస్,వైఎస్ఆర్ పార్టీల నుండి 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.అనంతరం మంత్రి తన సొంత నిధులతో నాలుగు కిలో మీటర్ల మేరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పుడే బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్‌రెడ్డి,జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య,మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్,మాదిరెడ్డి పావని రెడ్డి,సంపనబోలు స్వప్న హరిగౌడ్,గురువెల్లి వెంకటరమణ,పాండాల అనురాధ యదిగిరి గౌడ్,వసుపతి రమేష్‌గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం, వడియాల రజిని,షేక్ షాదుల్లా,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్,నాయకు లు మోర నరహరిరెడ్డి,మహ్మద్ ఖాజామియా,సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అంగరంగవైభవంగా హనుమాన్ విగ్రహం,ధ్వజస్థాంభం ప్రతిష్టాపన**

**దోమ,సెప్టెంబర్2,ప్రభాతవార్త ః** దోమ మండలం గంజిపల్లి గ్రామం బాయిమీదితాండలో శనివారం నాడు అంగరంగవైభవంగా ద్వజస్థాంభం,అభయ అంజనేయస్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ప్రతిష్టాపన కార్యక్రమంకు ఆలయకమిటీ,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ గురువారం నుండి శనివారం వరకు అభయ ఆంజనేయస్వామీ ధ్వజస్థాంభం,విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ ఉత్సవాల్లో మొదటి రోజు ఆగస్టు 31వ తేది గురువారం ఉదయం మహగణపతిపూజతో ప్రారంభమై,నవగ్రహ హోమములు,బిందెలతో నీళ్ల తీసుకువచ్చి జలాదివాసము నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.రెండవ రోజు సెప్టెంబర్ 1వ తేది శుక్రవారం ఉదయం విగ్రహంకు ధ్యానధివాసం, పుష్పదివాస ములు, కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు.మూడవ రోజు 2వ తేది శనివారం నాడు ఉదయం సుప్రభాతం వేదపారాయ ణం, ఆలయ ప్రవేశం,పీఠపూజలు,యంత్ర,ద్వజస్థాంభం,విగ్రహ స్థాపన లు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం ప్రాణప్రతిష్ట,పూర్ణహుతి, తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామప్రజలు,పెద్దలు, మహిళాలు, యువకులు, పాల్గోన్నారు.



.ద్వజస్థంభం ప్రతిష్టాపనలో పాల్గోన్న భక్తులు

## ప్రజాస్వామ్యానికి ఓటు పునాది లాంటిది

**-ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు**



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి ఓటు పునాదిలాంటిదని తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని కొండాపూర్, రెగొండి,మదనంతాపూర్ గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను తహసిల్దార్ కిషన్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన సాధనమని, దీని విలువ అపారమని, రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన అమూల్యమైన హక్కు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తెరగాలని అన్నారు. రానున్న ఎన్నికలలో ఓటర్లందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఫార్మ్ 6 ద్వారా 67 దరఖాస్తులు వచ్చాయని ఆర్ఐ రాజురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గం.

**తాండూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** హిందూ ఉత్సవ కేంద్ర సమితి 2023- 24 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులుగా జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, అధ్యక్షురాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ప్రధాన కార్యదర్శిగా మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కోశాధికారిగా పూజారి పాండు, ఉపాధ్యక్షులుగా అంతారం కిరణ్, మణపూరం రాము, ఆశిష్ ఆష్టికర్, శంకర్‌పల్లి శ్రీకాంత్‌రెడ్డి, పరమటి వెంకటేశం, జగదీష్ యాదవ్, రమేష్ టైలర్, సహాకార్యదర్శులుగా అన్నారం చెన్ బసప్ప, రజక నర్సింహా, ప్రవీణ్, బిదిరి ప్రకాష్, ప్రహ్లాద్ జాదవ్, కుమార్, ఎస్.గోపాల్, ప్రచార కార్యదర్శులుగా చెనిమిళ్ల సతీష్, తాండ్ర నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సురేష్ నాయక్, ఎం అశోక్, మీడియా కన్వీనర్‌గా బషీరాబాద్ వినోద్, నవీన్‌కుమార్, లీగల్ అడ్వైజర్‌గా గుండప్ప, పాశం రవికుమార్, ఆధ్యాత్మిక సలహాదారులుగా మడపతి సిద్దిలింగయ్య స్వామిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ లింగదల్లి రవికుమార్ వ్యవహరించారు.

## మంత్రిని కలిసిన జడ్పీటీసి,నాయకులు



మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్2,ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గనులు,భూగర్భ వనరులశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని అయన నివాసంలో బొంరాస్‌పేట్ జడ్పిటీసి చౌహన్ ఆరుణదేషు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహనాయక్, రమేష్ నాయక్, విఘ్నేష్,తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**దౌల్తాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః** జన సేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు జోగు శ్రీశైలం, మహేందర్‌గౌడ్, కావలి హన్మంతు, బి.బైరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## గణితం బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) పాత కొడంగల్‌లో పీజీటీ గణితం ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉండటంతో ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఇ.బల్‌రాం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 4న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని తెలిపారు. పీజీలో గణితంతో పాటు బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు

## శ్రావణమాసం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్2,ప్రభాతవార్త ః** శ్రావణమాసం సందర్బంగా బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మామిడికుంట ఆంజనేయస్వామీ జాతర వైభవంగా జరిగింది.భక్తులు ఉపవాసంతో స్వామీ దర్శనం చేసుకోని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస్‌చారి,భక్తులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు అవగాహన



కళాశాలలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

**మేడ్చల్, సెప్టెంబర్ 2. ప్రభాతవార్త ః** ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో గల సెయింట్ పీటర్స్, బాసురాగడిలో గల హితం కళాశాలల్లో అధికారులు ఓటరు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 నిండి ప్రతి ఒక్కరు ఫాం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫాం 8 ద్వారా తప్పులు సవరించుట, బదీలో చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, డిఆర్‌డిఏ అధికారులు యాదయ్య, లత, సూపర్‌వైజర్ రజిత, బిఎల్ఓలు లింగా ప్రసాద్, సుజాత,శశిధర్‌రెడ్డి, సంతోష్ కుమార్, విజయ్ పాల్గొన్నారు.